
ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, రైతులు

## ఎన్‌సీఎస్‌ఎఫ్ పునఃప్రారంభానికి కృషిచేస్తా

### రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సారంగాపూర్, మార్చి 13: సారంగాపూర్‌లోని నిజామాబాద్ సహకార చక్కెర కర్మాగారాన్ని రూరల్ ఎమ్మెల్యే ఆర్. భూపతిరెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు బుధవారం సందర్శించారు. ఫ్యాక్టరీ యంత్రాలు, స్థలాలను పరిశీలించి రైతులు, రైతు నాయకులతో భేటీ అయ్యారు. మూతబడిన ఫ్యాక్టరీని ప్రభుత్వం సహకార రంగంలోనే కొనసాగించాలని రైతు ప్రతినిధులు కోరారు. తోడ్పాటు నందిస్తే చెరుకు సాగుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ నిజాంషుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం మంత్రి శ్రీధర్‌బాబు అధ్యక్షతన సబ్‌కమిటీని ఏర్పాటు చేయగా, ఎన్‌సీఎస్‌ఎఫ్‌ను సైతం పునరుద్ధరించాలని కోరామన్నారు. ప్రైవేటుపరం చేయబోమన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలతో కూడిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు.

## సంక్షిప్తంగా..

**భోజన కార్మికుల నిరసన..** డిచ్‌పల్లి, మార్చి 13 : తమ సమస్యలు పరిష్కరించడంతోపాటు వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపారు.

**నడిపల్లి తైబజార్ వేలం..** డిచ్‌పల్లి, మార్చి 13 : మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ నడిపల్లి తైబజార్ వేలాన్ని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన జావిద్ రూ.13.11 లక్షలకు దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి కిషన్‌రావు తెలిపారు.

**పరీక్ష అట్టల పంపిణీ..** కోటగిరి, మార్చి 13: మండల కేంద్రంలోని కేజీబీవీలో పదో తరగతి విద్యార్థినులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. భయం వీడి ప్రశాంతంగా పరీక్షలు రాయాలని క్లబ్ మాజీ అధ్యక్షుడు తెల్ల రవికుమార్ సూచించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారిణి సవితారాణి, క్లబ్ అధ్యక్షుడు హన్మంతరావు, కార్యదర్శి సంతోష్, సభ్యులు పాల్గొన్నారు.

**మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు..** కంఠేశ్వర్, మార్చి 13 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు బుధవారం కలెక్టర్ గ్రౌండ్‌లో ఆటల పోటీలు నిర్వహించారు. ఎన్‌వైకే, ఏపీ ఫోరం స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ పోటీలు నిర్వహించామని జిల్లా సంక్షేమాధికారిణి రసూల్‌బీ తెలిపారు.


స్నేహ సొసైటీలో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్న జాగృతి నాయకుడు అవంతిరావు తదితరులు


జిల్లాకేంద్రంలో కేక్ కట్‌చేసి సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు



సిరికొండలో కేక్ కట్‌చేస్తున్న జాగృతి, బీఆర్‌ఎస్ నాయకులు

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ జాగృతి, బీఆర్‌ఎస్ నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేకులు కట్ చేసి కవితకు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

-నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 13


కవితకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఇందల్వాయి నాయకులు


బోధన్ దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


మోర్తాడ్‌లో కేక్ కట్‌చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


పూజలు చేయిస్తున్న నందిపేట్ మండల నాయకులు

## కార్పొరేషన్ల ఏర్పాటుపై హర్షం

### నిధులు కేటాయించాలని కుల సంఘాల వినతి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 13 : రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంపై హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు, రెడ్డి ఐక్యవేదిక తదితర కుల సంఘాల నాయకులు విలేకరుల సమావేశాలు ఏర్పాటుచేసి సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షలకుపైగా ఉన్న మున్నూరుకాపుల కోసం రూ. 500 కోట్లు ప్రకటించాలని నగర మాజీ మేయర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆకుల సుజాత, రాష్ట్ర కార్యదర్శి లింగం డిమాండ్ చేశారు. పలుచోట్ల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కుల సంఘాలు, కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు.



మాట్లాడుతున్న మున్నూరు కాపు సంఘ నాయకులు


తెలంగాణ చరిత్రను ఔపోసాన పట్టిన బహుభాషావేత్త కందకుర్తి యాదవరావుకు తెలుగు వెలుగు సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి చారిత్రక చక్రవర్తి, జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.

-సుభాష్‌నగర్, మార్చి 13

## ముగిసిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

### ఇద్దరిపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు

ఖలీల్‌వాడి, మార్చి 13 : ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ముగిశాయి. బుధవారం నిర్వహించిన గణాంక శాస్త్రం, రసాయన శాస్త్రం పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయని డీఐఈవో రఘురాజ్ తెలిపారు. మోర్తాడ్ కళాశాలతోపాటు మరో రెండు సెంటర్లను ఇంటర్ బోర్డు స్క్వాడ్ బృందం తనిఖీ చేసింది. కోటగిరి కళాశాల, నిజామాబాద్ నగరంలోని సత్య వొకేషనల్ కాలేజీలో మాస్‌కాపీ చేస్తుండగా ఇద్దరిని పట్టుకొని కేసులు నమోదు చేశారు. పరీక్షలకు మొత్తం 18,825 మంది విద్యార్థులకు 18,075 మంది హాజరయ్యారు. ఫస్టియర్ పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొట్టారు. హాస్టళ్లలో ఉండేవారు సామగ్రిని సర్దుకొని సంతోషంగా ఇంటిబాట పట్టారు.


విద్యార్థినిని ఇంటికి తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు


ధర్నాచౌక్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ

## ధర్నాచౌక్‌ను పరిశీలించిన కలెక్టర్, సీపీ

కంఠేశ్వర్, మార్చి 13 : నగరంలోని నూతన ధర్నాచౌక్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ కల్మేశ్వర్ బుధవారం పరిశీలించారు. ప్రజలు నిరసన తెలియజేసేందుకు పాత కలెక్టరేట్ ఎదుట వెయ్యి చదరపు గజాల స్థలాన్ని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక్కడ అవసరమైన సదుపాయాలు కూడా కల్పిస్తామని చెప్పారు. పోలీసుశాఖ అనుమతి తీసుకొని నిరసనలు చేపట్టాలని సీపీ కల్మేశ్వర్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఈ ఏడాది మూడు కేసులు నమోదయ్యాయని తెలిపారు.

**పీఎం సూరజ్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

కంఠేశ్వర్, మార్చి 13 : ఎస్సీ, ఓబీసీ, సఫాయి కర్మచారీలకు ఆర్థికపరమైన తోడ్పాటునందించేందుకు కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన పీఎం సూరజ్ పోర్టల్‌ను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. ప్రధాని మోదీ ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా అధికారులతో కలిసి వీక్షించారు.

## కేంద్ర కమిటీలో జిల్లావాసికి చోటు


భూక్యా రాజం

సిరికొండ, మార్చి 13 : కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మంత్రిత్వ శాఖ నిపుణుల అంచనా కమిటీ సభ్యుడిగా మండలంలోని దూప్యతండా గ్రామానికి చెందిన ప్రొఫెసర్ భూక్యా రాజం నియమితులయ్యారు. ఈయన యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ టెక్నాలజీ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర కాలుష్య నివారణ కమిటీ సభ్యుడిగా రెండు సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు.

## ధర్పల్లిలో 100 పడకల దవాఖాన నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ధర్పల్లి, మార్చి 13 : మండల కేంద్రంలో 100 పడకల దవాఖాన నిర్మాణానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. ప్రస్తుతం ఉన్న దవాఖాన భవనాన్ని కూల్చి అక్కడే నూతన భవనాన్ని నిర్మించనున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నబాల్‌రాజ్, నాయకులు పాల్గొన్నారు.

## 500 మందికి హెల్మెట్ల పంపిణీ


హెల్మెట్లను పంపిణీ చేస్తున్న నాయకులు

మోర్తాడ్(కమ్మర్‌పల్లి), మార్చి13: బాల్కొండ నియోజకవర్గంలోని మానాల గ్రామంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సహకారంతో ఆగ్రామానికి చెందిన 500 మందికి బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం హెల్మెట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ఒకరోజు ముందుగానే కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో పీసరి రవీందర్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థిని కొట్టిన ఘటనపై విచారణ

బాల్కొండ, మార్చి 13: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 9వ తరగతి విద్యార్థి ఎద్దండి శ్రీరామ్‌ను గణిత ఉపాధ్యాయుడు సోమవారం కొట్టిన ఘటనపై విచారణ చేపట్టినట్లు మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణిత ఉపాధ్యాయుడు, విద్యార్థులు, ప్రిన్సిపాల్, విద్యార్థి తల్లిని విచారించి జిల్లా విద్యాధికారికి నివేదిక సమర్పించినట్లు పేర్కొనారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to **Mohd.Jameel Ahmed** S/o Mohammed Nisar Ahmed, Aged 33 Yrs, Occ: Business, R/o H.No.1-4, Dharpally (V&M), Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Existing C.T.Roofed House with Open place bearing G.P.House No.3-81 (Vide Assessment No.1002) total area 121.83 Sq. yds or 101.86 Sq.Mtrs out of which C.T.Roofed Plinth area 300.00 Sq.fts situated at Dharpally Village of Dharpally Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Dharpally under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Gift (Settlement) Deed Sale No.10075/2023 Dtd. 24.11.2023 SRO Nizamabad Rural].
**Bounded by: North** :: Road **South** :: Open Place of Abdul Sattar **East** :: House of Syed Pasha **West** :: House of Ahmed Hussain

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate.
Subhashnagar,Nizamabad,Cell:9848094409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Chinthala Latha** W/o Paska Narsaiah, Aged 42 Yrs, Occ:Business, R/o H.No.6-17/2, Macherla (V) Armoor (M), Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Open Place of Dismantled House bearing G.P.No.8-27/1C (Part) admeasuring total site area 50'-0" X 60'-0" = 3000 Sq.fts equal to 333.33 Sq.Yds or 278.70 Sq.Mtrs situated at Macherla Village of Armoor Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Macherla, under the jurisdiction of Regn.Sub Dist Armoor and Regn.Dist Nizamabad, Assessment No.320919601274 [Subject matter of the Regd.Sale Deed Document No.513/2024, Dtd.24.01.2024 SRO Armoor]. **Bounded by: North** :: Road, **South** :: Open place of Katta Sayareddy, **East** :: Open place of Dismantled House No.8-27/1C (Part) of Pachuka Rani, **West** :: Road

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate.
Subhashnagar,Nizamabad,Cell:9848094409

## బైపాస్‌రోడ్డు పనులను అడ్డుకున్న రైతులు

### అధికారుల జోక్యంతో ప్రారంభమైన సర్వే


రైతులతో మాట్లాడుతున్న అధికారులు

మోర్తాడ్, మార్చి13: జాతీయరహదారి విస్తరణలో భాగంగా బైపాస్‌రోడ్డు వేయాలని ప్రభుత్వం గతంలో ప్రజలు ఇచ్చిన వినతుల మేరకు నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా జిల్లాలో అన్ని చోట్ల సర్వేలు పూర్తయ్యాయి. మోర్తాడ్‌తోపాటు వేల్పూర్ మండలం అంకాపూర్‌లో మిగిలిపోయింది. మోర్తాడ్‌లో సర్వే నిర్వహించేందుకు అధికారులు వస్తున్నప్పుడల్లా రైతులు అడ్డుకున్నారు. ఇలా నాలుగు సార్లు అడ్డుకున్నారు. బైపాస్‌రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులతో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ సమావేశం ఏర్పాటు చేశారు. రైతులతో ఆర్డీవో రాజాగౌడ్, ఏసీపీ బస్వారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం పనులు చేయాల్సిందేనని అన్నారు. అభ్యంతరం ఉంటే దరఖాస్తు పెట్టుకోవాలని, దానిని ఉన్నతాధికారులకు అందజేస్తామని రైతులకు సూచించారు. సర్వేకు అడ్డు తగలవద్దని రైతులను సముదాయించారు. బైపాస్ రోడ్డు వద్దంటూ రైతునాయకులు అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మోర్తాడ్‌లో బైపాస్‌రోడ్డు సర్వే పనులు ప్రారంభమయ్యాయి.

**భారీగా పోలీసు బలగాల మోహరింపు**

బుధవారం సర్వే పనులు ఎలాగైనా ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. రైతులు వినకపోతే పోలీసు బలగాలను మోహరించి సర్వే పనులు జరిగేందుకు సన్నాహాలు చేశారు. రైతులను అధికారులు సముదాయించి సర్వే పనులు ప్రారంభించారు.

**సీపీఐఎంఎల్ నాయకుల అరెస్ట్**

రైతుల పక్షాన మాట్లాడేందుకు సీపీఐఎంఎల్ నాయకులు వి.ప్రభాకర్, సత్యనారాయణ, కిషన్, సురేశ్, సత్తెక్క తదితరులు వచ్చారు. దీంతో పరిస్థితి అదుపుతనుందనే ఉద్దేశంతో ఏసీపీ బస్వారెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు వారిని అరెస్ట్ చేసి అక్కడి నుంచి వారిని తరలించారు.

**ఆర్మూర్‌లో కమ్మర్‌పల్లి రైతుల వినతి**

ఆర్మూర్‌టౌన్, మార్చి13: బైపాస్ రోడ్డు నిర్మించవద్దంటూ ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయానికి కమ్మర్‌పల్లి రైతులు బుధవారం తరలి వచ్చారు. కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు.

## వెంటాడి.. వేటాడి..

### గోవులను తరలిస్తున్నవాహనం స్వాధీనం

రెంజల్, మార్చి 13: తప్పించుకొని పారిపోతున్న గోవుల డీసీఎంను బుధవారం తెల్లవారు జామున జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసులు పట్టుకున్నారు. ఇబ్రహీంపట్నం పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. అసిఫాబాద్ నుంచి షాద్‌నగర్ వెళ్తున్న డీసీఎం వాహనంలో 39 గోవులను పోలీసులు గుర్తించారు. ఈ వాహనాన్ని డ్రైవర్ వేగంగా ముందుకు తీసుకెళ్లాడు. వాహనాన్ని వెంటాడిన ఇబ్రహీంపట్నం పోలీసులు ఎడపల్లి, రెంజల్ పోలీసులను అప్రమత్తం చేశారు. సాటాపూర్ తెలంగాణ చౌరస్తాలో లారీ, ట్రాక్టర్‌ను స్థానిక పోలీసుల సహాయం అడ్డంగా పెట్టి గోవులలను తరలిస్తున్న డీసీఎంకు పట్టుకున్నారు. దానిని ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ అక్కడి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సినిమాను తలపించిన ఈ ఘటనతో సాటాపూర్ ప్రజలు ఉలిక్కి పడ్డారు.

## సమస్యలు పరిష్కరించాలి

శక్కర్‌నగర్/ఆర్మూర్‌టౌన్, మార్చి 13: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు బుధవారం బోధన్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ బకాయి బిల్లులు చెల్లించాలని అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. బోధన్ డివిజన్‌లోని మధ్యాహ్న భోజన నిర్వాహకులు, సంఘం నాయకులు పాల్గొన్నారు. ఆర్మూర్‌లోని తహసీల్ కార్యాలయం ఆవరణలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన చేపట్టారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభం

మోస్రా (చందూర్), మార్చి 13 : మోస్రా మండల కేంద్రంలో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను జడ్పీటీసీ గుత్ప విజయా భాస్కర్, ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు బుధవారం ప్రారంభించారు. మాజీ సర్పంచ్ సుమలతారాంరెడ్డి, జీపీ కార్యదర్శి ప్రేమ్, సాయాగౌడ్ పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లు ప్రారంభం

ఇందల్వాయి, మార్చి 13: మల్లాపూర్ వేంకటేశ్వర ఆలయం వద్ద ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లను వీడీసీ సభ్యులు, నాయకులు బుధవారం ప్రారంభించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.


## ఆర్మూర్ ఆర్డీవో బదిలీ

ఆర్మూర్‌టౌన్, మార్చి 13: ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ బదిలీ అయ్యారు. ఆయనను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖకు బదిలీ చేస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన స్థానంలో వరంగల్ ఆర్డీవో స్రవంతి బదిలీపై రానున్నారు.

## సొసైటీ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

బోధన్ రూరల్, మార్చి 13: అమ్దాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ పలువురు డైరెక్టర్లు జిల్లా సహకార అధికారికి ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించగా ఒక్క డైరెక్టరు కూడా హాజరు కాలేదు. దీంతో అవిశ్వాసం వీగిపోయినట్లు జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. సొసైటీ చైర్మన్ గిర్దవర్ గంగారెడ్డి అదేపదవిలో కొనసాగుతారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవీందర్, సొసైటీ కార్యదర్శి రాజేశ్వర్ పాల్గొన్నారు.

## విద్యార్థినికి బెస్ట్ ఆర్టిస్ట్ అవార్డు



బోధన్, మార్చి 13: బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న ఇ.అవంతి ఆన్‌లైన్‌లో నిర్వహించిన చిత్రకళా పోటీలో పాల్గొని బెస్ట్ ఆర్టిస్ట్ అవార్డును గెలుచుకుంది. వరంగల్‌కు చెందిన సాగంటి ఆర్ట్ అకాడమీ 'ఓరుగల్లు వైభవం' అంశంపై ఆన్‌లైన్‌లో చిత్రకళ పోటీలను ఇటీవల నిర్వహించింది. అవంతి పాల్గొని ఓరుగల్లు వైభవాన్ని చూపించేవిధంగా నంది విగ్రహాన్ని గీసింది. ఈ మేరకు వారు బెస్ట్ ఆర్టిస్ట్ ధృవీకరణ పత్రాన్ని అవంతికి పంపారు.

## దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి, మార్చి 13 : తెలంగాణ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయాధికారిణి అలివేలు తెలిపారు. కరీంగర్ జిల్లా అలుగునూర్ టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐలో బాలికలకు 80, బాలురలకు 80 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా గాలిదొడ్డి బాలికల సీఈవో పాఠశాలలో 80 సీట్లు (9వ తరగతిలో మాత్రమే) టీడబ్ల్యూఆర్‌ఈఐ సంస్థలో స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ వికారాబాద్ జిల్లా పరిగి (బాలికలు) స్కూల్‌లో 80 సీట్లు, ఖమ్మం (బాలుర) స్కూల్‌లో 90 సీట్లు (8వ తరగతిలో మాత్రమే) ఉన్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం www.tswreis.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో మిగిలిన సీట్లలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 23వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

చందూర్/వర్ని, మార్చి 13: ఇటీవల నిజాంసాగర్ ప్రధాన కాలువలో పడి మృతి చెందిన వర్ని మండలం అఫంది ఫారం గ్రామానికి చెందిన మోచి నారాయణ, మోచి విజయ్ కుటుంబ సభ్యులను మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందేలా చూడాలని కలెక్టర్‌తోపాటు ఆర్డీవో, తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. నారాయణ కుటుంబంలో దివ్యాంగురాలు ఉండడంతో ఆమె ఖర్చుల నిమిత్తం అదనంగా ఆర్థికసాయం చేశారు. అనంతరం చందూర్ మండలకేంద్రానికి చెందిన మెండి విష్ణువర్ధన్ కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట వర్ని మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు గోపాల్, సొసైటీ అద్యక్షుడు సాయిబాబా, మాజీ సర్పంచులు రఘు, రాజు, కర్లం సాయారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు గిరి, ఎంపీపీ లావణ్యా రాంరెడ్డి, మాజీ సర్పంచ్ సాయారెడ్డి, మాధవరెడ్డి ఉన్నారు.

## టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపుదాడులు

- 21 టిప్పర్లు, రెండు జేసీబీలు స్వాధీనం

మాక్లూర్, మార్చి13: మండలంలోని సింగంపల్లి శివారులోని 51/2 సర్వే నంబరులో ఉన్న అసైన్డ్ భూమిలో అక్రమ మొరం తవ్వకాలపై బుధవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడులు నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సీఐ అంజయ్య సిబ్బందితో దాడులు చేసి 21 టిప్పర్లు, రెండు జేసీబీలను పట్టుకొని మాక్లూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సుధీర్‌రావుకు అప్పగించారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు లక్ష్మన్న, సుదర్శన్, రాజేశ్వర్, రాములు, గజేందర్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు. అధికార యంత్రాగం కఠినంగా వ్యవహరించకపోవడంతో అక్రమ మొరం వ్యాపారం జోరుగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి హత్య

వినాయక్‌నగర్, మార్చి 13: నగరంలోని రైల్వేస్టేషన్ ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు ఘటనాస్థలాన్ని పరిశీలించి తల, ముఖంపై గాయాలు ఉండడంతో హత్యకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతుడి వివరాలు తెలియలేదని, డెడ్‌బాడీని జీజీహెచ్ మార్చురీకి తరలించినట్లు చెప్పారు.

## జీవితంపై విరక్తితో వృద్ధురాలి ఆత్మహత్య

మాక్లూర్ , మార్చి 13: ముల్లంగి(బి) గ్రామానికి చెందిన నీరడి సాయమ్మ(74) జీవితంపై విరక్తితో బుధవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. మృతురాలు కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. ఆపరేషన్ చేయించినా నయం కాకపోవడంతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కోడలు నీరడి సురేఖ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

## సంక్షిప్తంగా..

- **నేడు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు–** వేల్పూర్, మార్చి 13: మండల కేంద్రంలో గురువారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించనున్నారు. అన్నదానం చేస్తారు. బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు.
- **హెచ్‌ఎంకు సన్మానం –** శక్కర్‌నగర్/మాక్లూర్, మార్చి 13: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం బోధన్ పట్టణం తట్టికోట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో హెచ్‌ఎం లత, మహిళా ఉద్యోగులను సన్మానించారు. కేజీ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు సనాపటేల్ హెచ్‌ఎం లలితను స్థానిక మహిళా ఉపాధ్యాయుల చేత సన్మానం చేయించారు. మండల విద్యాధికారి నాగనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహిళల హక్కులను కాలరాస్తున్న బీజేపీ, దాని మిత్రపక్షాలకు వ్యతిరేకంగా పోరాడాలని పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు సవిత కోరారు. మాక్లూర్ మండలం మానిక్‌బండార్‌లో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయంగా మహిళా దినోత్సవంలో ఆమె మాట్లాడారు.
- **సెల్‌ఫోన్ అప్పగింత–** బాల్కొండ, మార్చి 13: ఉత్తరప్రదేశ్‌కు చెందిన శర్మన్ ఫిబ్రవరి 10న బాల్కొండలో రాజస్థాన్ దాబా వద్ద ఫోన్ పోగొట్టుకున్నాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వెతికి బాధితుడికి బుధవారం అప్పగించినట్లు హెడ్‌కానిస్టేబుల్ జయవంత్ రావు తెలిపారు.
- **సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం–** భీమ్‌గల్, మార్చి 13: ఎస్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యుల చిత్రపటాలకు ఎస్టీసెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు.
- **ఆర్టీసీ సిబ్బందికి వైద్య పరీక్షలు–** బోధన్, మార్చి 13: స్థానిక ఆర్టీసీ డిపోలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం డీఎం మామిడాల శ్రీనివాస్ సహకారంతో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని బోధన్ ఏసీపీ పి.శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. బీపీ, షుగర్ పరీక్షలతోపాటు ఆప్తాల్మిక్ అసిస్టెంట్ సతీశ్ కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైటల్ క్లబ్ అధ్యక్షుడు లంక రవి పాల్గొన్నారు.
- **నేటి నుంచి కరాటే శిక్షణ –** శక్కర్‌నగర్, మార్చి 13: బోధన్ పట్టణంలోని విద్యార్థులు, యువతీ, యువకుల కోసం గురువారం నుంచి ఏప్రిల్ 20 వరకు ఉచిత కరాటే శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు కరాటే మాస్టర్ అశోక్ కుమార్ రోడే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) ఆవరణలో సాయంత్రం 6 నుంచి 7.30 గంటల వరకు శిక్షణ కొనసాగుతుందని వెల్లడించారు.
- **విగ్రహ ప్రతిష్ఠాపన –**నందిపేట్, మార్చి 13: బజార్‌కొత్తూర్‌లో దేవమ్మ తల్లి గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు బుధవారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో యజ్ఞం, మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.
- **పరీక్ష కేంద్రాల పరిశీలన–** ఆర్మూర్‌టౌన్,మార్చి13: ఆర్మూర్ పట్టణంలో ఈనెల 18 తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభంకానున్న సందర్భంగా పలు పాఠశాలలను ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు బుధవారం పరిశీలించారు.
- **హెగ్డేను పార్టీ నుంచి బహిష్కరించాలి–** ఆర్మూర్‌టౌన్,మార్చి13: 400 ఎంపీ సీట్లు గెలిస్తే అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామని మాట్లాడిన కర్నాటక బీజేపీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి అనంత కుమార్ హెగ్డేను పార్టీ నుంచి బహిష్కరించాలని మాదిగల యునైటెడ్ ఫ్రంట్, దళిత సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న డిమాండ్ చేశారు. పట్టణంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు.
- **వార సంత వేలం–** నవీపేట,మార్చి 13: జన్నేపల్లి వార సంత వేలం బుధవారం జీపీ కార్యదర్శి కవిత అధ్యక్షతన నిర్వహించారు. నవీపేటకు చెందిన మట్టు బాలాజీ రూ. 3.17 లక్షలకు వేలం దక్కించుకున్నాడు. గతేడాది సంత రూ. 3.04 లక్షలు పలికింది. ఎంపీవో రామకృష్ణ, గ్రామ ప్రత్యేక అధికారి కేవీ.శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ క్యామాజీ సబిత, సంజీవ్‌రావు, మాజీ ఉప సర్పంచ్ గౌరు రాజు పాల్గొన్నారు.